తెలంగాణ ప్రభుత్వం

# పౌరసరఫరాల శాఖ కార్యాలయం

సోమాజిగూడ, హైదరాబాద్ 500082

పత్రిక ప్రకటన : తేదీ : 06-01-2019

# 7 లక్షల మంది రైతులకు రూ.6291 కోట్ల చెల్లింపులు

# మరింత బాధ్యతతో పనిచేయండి

# జిల్లా మేనేజర్ల సమీక్షా సమావేశంలో కమిషనర్ అకున్ సబర్వాల్

ఈ ఏడాది ఖరీఫ్‌లో అంచనాలకు మించి తెలంగాణ చరిత్రలోనే అత్యధికంగా 7.25 లక్షల మంది రైతుల నుంచి 37 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇందుకు సంబంధించి 6291 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్ తెలిపారు. రానున్న రోజుల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో భారీ ఎత్తున ధాన్యం దిగుబడి అవుతున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు, కనీస మద్ధతు ధర చెల్లింపుల్లో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా ఇప్పటి నుండి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మిల్లర్ల నుంచి సీఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్)ను త్వరితగతిన తీసుకోవాలని ఆదేశించారు.

ఆదివారం నాడు పౌరసరఫరాల భవన్‌లో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, మిల్లర్లకు చెల్లించే బకాయిలు, ముఖ్యంగా మిల్లింగ్ ఛార్జీల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇదే సమయంలో బియ్యం (సీఎంఆర్) ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించాలి. ఉద్దేశపూర్వకంగా అధికారులు ఎవరైనా తప్పుచేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సంస్థలో కింది నుంచి పైవరకు ప్రతి ఒక్కరు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మరింత సమన్వయంతో పనిచేయాలి. గోదాముల్లో నిరుపయోగంగా ఉన్న సరుకులను తక్షణమే టెండర్ ద్వారా విక్రయించాలన్నారు. అలాగే, బియ్యం నిల్వల కోసం తీసుకునే గోదాముల లీజ్ ధరల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు.